# గోలకొండ పత్రిక

102958

ప్రతి సోమ, గురువారములందు వెలువడు ఆంధ్ర జాతీయ పత్రిక

సంపుటము ౧౯ ● హైదరాబాదు దక్కన్ ... తారణ సం. భాద్రపద బ ౪ [౧౧-౯-౧౯౪౪] సోమవారము ● సంచిక ౩౪


# అమెరికనులు బెల్జియంకు పదిమైళ్ళదూరములోనే—

## మాంటుగోమరీకి ఫీల్డుమార్షల్ పదవి

## అపోహలు - సమాధానాలు

లండన్ ఆగస్టు ౩౧

జనరల్ సర్ బెర్నార్డు యల్. మాంట్‌గోమరీకి ఫీల్డుమార్షల్ హోదా యివ్వబడినదని బ్రిటిషు యుద్ధకార్యాలయమువారు ప్రకటించారు. బ్రిటిషు సేనాధిపతుల వర్గానికి అధ్యక్షులైనవారికే (చీఫ్ అఫ్ స్టాఫ్) మార్షల్ హోదా యివ్వడం సంప్రదాయం. మాంట్‌గోమరీ విషయంలో ఈ ఆచారం పాటించబడలేదు.

బ్రిటిషు అమెరికన్ కవచదళాలు గురువారం అర్ధరాత్రికి బెల్జియం సరిహద్దుకు ఇంచుమించుగా కనుచూపుదూరంలో చేరుకున్నాయన్న గాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

మ్యూసీనదినిదాటి చార్లవిల్లీపై విజృంభిస్తున్న అమెరికనుసేనలు బెల్జియం సరిహద్దుకు పదిమైళ్ళ దూరంలో వున్నవి.

సెడాన్ పొలిమేరలలోవున్న ఈసేనలు ఇప్పుడు ఆర్డెన్ అరణ్యంపై పురోగమిస్తున్నవి.

యుద్ధారంభాన ఏచోటునుంచి జర్మనులు మొదటిసారి ఫ్రాన్సులో ప్రవేశించారో అమెరికనులు ఇప్పుడు ఇంచుమించుగా ఆ ప్రదేశాన్ని చేరుకున్నారు.

ఆర్డెనెస్ అరణ్యంపై పురోగమిస్తున్న అమెరికను దళాలకు ఫ్రెంచిదేశీయ సేనలు విశేషంగా తోడ్పడుతున్నవి.

రెండుపార్లు అడవితెర వ్యూహంలో చిక్కుకున్న జర్మను పల్లాచెదరై బెల్జియంవైపుగా యుద్ధం చేయకుండా నేపలాయనం చిత్తగిస్తున్నవి. మహావేగంతో పలాయనం సాగిస్తున్న జర్మనులతో ఆయా సేనలు యుద్ధానికి తలపడడానికి కూడా అవకాశం లేకపోతున్నది.

మూడవ అమెరికన్ సైన్యదళాలు జర్మనీ సరిహద్దుకు సీగ్‌ఫ్రీడ్ శ్రేణికి ౭౦ మైళ్ళ దూరంలో వున్నవి.

కెనడియన్ సైనికులు రోవెన్‌ను ఆక్రమించుకొన్నారు.

బ్రెస్టరేవుకు పశ్చిమంగా వున్న ప్రదేశాలన్నీ జర్మనుల నిర్మూలించారు.

## ఫ్రాన్సురంగం

లండన్ ఆగస్టు ౩౧—

ఫ్రాన్సురంగములోని మిత్రసర్వసైన్యాధ్యక్షుడు జనరల్ ఐసెన్‌హోవర్ యుద్ధవిశేషాలను సమయానుకూలంలో పాల్గొనడానికి యుద్ధరంగం నుంచి నేటి ఉదయం తన ప్రధానకార్యాలయానికి తిరిగివచ్చాడు.

జనరల్ మాంట్‌గోమరీ అగ్రశ్రేణికి చెందిన సైనికులలో ఒకటిగా పరిగణింపబడవలసినవాడు.

## రూసో-ఫిన్నిష్ సంధిబేరం

స్టాక్‌హోం, ఆగస్టు ౩౧—

కొత్తఫిన్నిష్ సంధి ప్రతిపాదనలకు రష్యాసమాధానం ఫిన్లెండుకు అంగీకారం కాకపోదని తెలుస్తున్నది.

"రూసో ఫిన్నిషు వ్యవహారాలు గురించి మొట్టమొదటిసారి ఆశాపూరితంగా వుండడానికి అవకాశం కనిపిస్తున్నది బహుశా మళ్లీ వారంలో రూసో ఫిన్నిషు సంభాషణలు ప్రారంభం కావచ్చు

స్టాక్‌హోంలోని రాజకీయ పరిశీలకులలో చాలామంది ఇదేవిధంగా అభిప్రాయపడుతున్నారు

ఆతడు నాకు వ్యక్తిగతంగా సన్నిహితుడు ఆయనంటే నాకు చాలా గౌరవము ఇంతవరకు కోరిన విధంగానే కార్యక్రమమంతా నడుస్తున్నది

ఈకార్యక్రమము ఎవరికైనా క్రిందికి లాగేందుకాని ఎవరైనా వెనకనుంచి దెబ్బతీయటానికిగాని ఉద్దేశింపబడిందనడం దురదృష్టకరమవుతుంది. నాకు తెలిసినంతవరకు ఈనాటివరకు మాలో మాకు తీవ్రమైన మతభేదం ఏదీరాలేదు మనోవైషమ్య కారణమైన మతవిభేదాలు అసలే రాలేదు

పారిస్‌లో ఫాసిస్టు కుట్రదారులు చాలామంది వున్నారు వారిలో కొందరు సాయుధులు వారు కొన్ని చిక్కుల్ని కలిగించారు తమనగరం తూర్పు సరిహద్దు యుద్ధరంగంగా పరిణమించేసరికి పారిస్ పౌరులను కొంత భయం ఆవహించినది నగరంగుండా అమెరికన్ సేనల ఊరేగింపు జరిగింది,

### సీగ్‌ఫ్రీడ్ శ్రేణి దుర్భేద్యమా?

సీగ్ ఫ్రిడు శ్రేణి దుర్భేద్యమైనదా దానిశక్తి ఏపాటి అని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నాడు

"విరమణశ్రేణి అయినా దాన్ని రక్షించేవారికంటే శక్తివంతమైనది కాదు మిత్రసేనలు ఆశ్రేణిదగ్గరకి వెళ్లేసరికి జర్మనుల సైనికబలం పూర్తిగా నశించిపోతుందని ఆశిస్తున్నాను అయితే కొన్నిదానికంటె ఫ్రెంచి దేశభక్తులు తీవ్రంగా పని చేస్తున్నారు యెక్కడబడితే అక్కడ ఎప్పుడు కోరితే అప్పుడు వారు ఒక విప్లవం లేవదీయగలుగుతున్నారని స్పష్టపడింది

### జర్మనీ పరాజయం

జర్మనీని దండయాత్రా ప్రారంభదినం నుంచీ ౯౦ రోజులలో ఓడించగలమనుకున్నాము కాని ౭౫ రోజులలోనే అది జరుగనున్నది అని జనరల్ ఐసెన్‌హోవరు అభిప్రాయపడ్డారు

## బర్మా రంగం

### మోగాంగ్, మాండలేరోడ్డులో చాలా వరకు మిత్రసేనల వశమైంది

కాండీ, ఆగస్టు ౩౧

నేటిఆగ్నేయఆసియారంగ కార్యాలయ ప్రకటన ఇట్లు తెలియజేస్తున్నది.

టిడ్డిమ్ రోడ్డుపై పశ్చిమగల సైన్యదళాలు ... మున్ముందుకు పోతున్నాయి

చిండ్విన్ రంగంలో మార్పులేదు,

ఉత్తరబర్మాలో పిన్బ్వెకు దక్షిణమున రాజా ప్రాంతంలో నాగమిత్రచర్యలు సాగినవి.

మధ్యబర్మాలోని రైలు నది సరఫరామార్గాలపై మిత్రవిమానాలు దాడిచేసినవి.

### మోగాంగ్ మాండలే రోడ్డు

బ్రిటిషు ఇండియా డివిజనుకు చెందిన స్కాటిష్ పటాలాలు పిన్బ్వె ఆక్రమణలో తోడ్పడినవట; మోగాంగ్-మాండలే రోడ్డులో ౫౦ మైళ్ళ దూరం మిత్రసేనల వశమైంది;

మధ్యబర్మాలోని నూటనగరంపై మిత్రవిమానాలు ... తీవ్రమైన దాడి చేసినవి.

టిడ్డిమ్‌రోడ్డు దిగువకు సాగుతున్న ... భారతీయదళ ... సహాయం చేసినవి ... శత్రుస్థావరాలను నాశనం చేసినారట!

చాలాచోట్ల జపానువారు తిరోగమిస్తూ వంతెనలు పడగొట్టి రోడ్లు ధ్వంసంచేసి మిత్రసైన్య పురోగమనానికి వీలైనన్ని ప్రతిబంధకాలను కల్పిస్తున్నారని వార్తలు వస్తున్నవి.

## యుద్ధసమీక్ష

## గడచిన అయిదేండ్లు

నేటికిసరిగ్గా అయిదేండ్లనాడు, అంటే ౧౯౩౯ సెప్టెంబరు ౧ తేదీన పోలెండుపై విమానదాడిచేసి హిట్లరు రెండవ ప్రపంచయుద్ధానికి నాందిపలికినాడు. మెల్లమెల్లగా యుద్ధజ్వాలలు యూరోపుఖండం ప్రపంచమంతా వ్యాపించింది. ఏవో రెండుమూడు తటస్థరాజ్యాలు వున్నవి అతటస్థతకూడా నామమాత్రమైందనే చెప్పొచ్చు ఎందుకంటే నేడు ఈభరతఖండవాసులం, ప్రపంచమంతా యుద్ధకార్యాల్లో నిమగ్నమైవుంటే ఈనాలుగు రాజ్యాలమీద, పారిశ్రామికంగా నేమి ఆర్థికంగానేమి ప్రభావంకలుగకపోవటం నమ్మటానికి వీలులేదు. పెద్దమాట పెద్దగా ప్రమాదం ఎప్పుడో వుంటుంది.

ఈయుద్ధానికి రెండుదశలని చెప్పవచ్చు.పూర్వదశలో హిట్లరును ఆడ్డుకునేవాడే లేకుండెను నాజీ సేనాదాడికి తాడతీసుకొని స్వాతంత్ర్యాన్ని గోల్పోయిన రాజ్యాలు లెక్కలేదు. రష్యాతో యుద్ధం ప్రారంభమైనప్పటినుండీ ఆతడికి గ్రహణాలు వచ్చినవి. ఆయినా స్టాలిన్‌గ్రాడువరకు పూర్వదశేఅని చెప్పవచ్చు. స్టాలిన్‌గ్రాడు ప్రపంచచరిత్రలో మహోన్నత స్థానాన్ని ఆక్రమించినది. "దశరథుణంటే ఇది" "స్వాతంత్ర్యానికి సర్వస్వాన్ని ఒడ్డి, శత్రువును ప్రతిఘటించటమంటే ఇది" అని ప్రత్యక్షంగా నిరూపించింది స్టాలిన్‌గ్రాడు రంగము! ఈ అప్రతిహతమగుశక్తి నాజీలను నిశ్చేష్టులను చేసింది. హిట్లరు జీవితాన్ని హాస్యాస్పదంచేసింది, అంతేగాదు మొత్తం అక్షరాజ్యాల అదృష్టచక్రాన్ని అపసవ్యంగా త్రిప్పింది: ఈ ఉత్తరదశలో స్టాలిన్‌గ్రాడునుండి మొదలుపెట్టి మెల్లమెల్లగా వెనుకకు జరుగుతూ తుదకు రష్యాసరిహద్దుకే చేరుకుంటున్నారు నాజీలు. ఇటలీమాట తీసేవేయ్యలేము. దక్షిణభుజంగా వున్న ఇటలీనీ మిత్రసైన్యాలకు కైవసంగా పట్టుబడ్డాయి. (అయితే తర్వాత నాజీలు ఆక్రమించి తీసుకున్నారు) రోమ్‌నగరం మిత్రసేనల వశమైంది. రుమేనియా అక్షరాజ్యాల మార్గంనుండి వెళ్ళిపోయింది. బల్గేరియాకూడా అంతేకే దిగుతున్నది. "ఈయుద్ధం మాకొద్దయ్యా, చాలించండి" అని మొరపెట్టుకొంటున్నది. గ్రీసు, యూగోస్లావియా ప్రజల్లో స్వాతంత్ర్యవాంఛ చెలరేగింది. దేశభక్తులు స్వాతంత్ర్య సమరాన్ని ఆరంభించినారు. అనతికాలంలో అవికూడా విముక్తి కాగలవు.

ఫ్రాన్సులో మిత్రబలాలు ఎంత తొందరగా ముందుకు సాగిపోతున్నవో, నాజీ సేనలంత తీవ్రంగా దౌడుతీస్తున్నవి-ఫ్రాన్సు రాజధానినగరమైన ప్యారిసు స్వతంత్రమైంది. తిరిగి త్రివర్ణ పతాకం ఎగిరింది.

ఒక యూరోపులోనే కాదు ఏషియాఖండము కూడా ఉత్తరదశలో అక్షరాజ్యాలకు అక్కడే గతే పట్టింది. సింగపూరు మొదలు మణిపూరువరకు గంతులువేసిన జపాన్ సైనికులు, నేడు బ్రతుకుజీవుడా అని హిందూదేశ సరిహద్దులను దాటుతున్నవి. ఇటు బర్మాపై అటు జపాన్ దీవులపై మిత్రబలాలు దెబ్బతీస్తున్నవి

ముఖ్యంగా ఈరెండు ఫ్రంటలలోని యుద్ధగతిని చూస్తే సమీపకాలములో అంటే యీ సంవత్సరంలోపునే యుద్ధం పరిసమాప్తం కావచ్చునని జయం మిత్రబలాలదేనని చెప్పటానికి ఏమీ సందేహంలేకుండా యున్నది.

యుద్ధం ప్రారంభమైంది తీవ్రరూపందాల్చింది. అంతం కాబోతున్నది. అవుతుందికూడాను కాని యుద్ధానంతరం హిందూదేశ స్వరూపం ఎలా ఉంటుంది. మనగోడు ఎవరు వింటారో ఏకరువు పెట్టినా అక్కడే వుంటుందా! లేక మనకంటే మొత్తం ప్రపంచములోని మూడింటరెండొంతు ప్రజలకు ప్రపంచవ్యవహారాల్లో జోక్యంవుంటుందా? అనే సమస్య వ్యక్తులై భారతీయులందరనీ కలవరపెడుతున్నది. ఇది సహజమే కదా తప్పుపట్టటానికి లేదు- అట్లాంటిక్ ధర్మశాసనం హిందూదేశానికివర్తిస్తుంది. అని స్పష్టీకరణం కానంత వరకు అధ్యక్షుడు రూజువెల్టు స్వంతప్రతినిధి ఫిలిప్స్ చెప్పినట్లు ఈ యుద్ధం సామ్రాజ్య సంరక్షణ యుద్ధమే కదా అనే సందేహంవుండేవుంటుంది. నేటికి అయిదు సంవత్సరాలైనా యుద్ధాశయాలేమిటో ఇండియాకు వర్తించేవేమిటో, తెలియనేలేదు. క్రిప్సుమిషను బయటపెట్టలేదు. అయినా సమయం మించిపోలేదు, ఇంకా కాలం మించిపోలేదు అని రూజువెల్టు అడిగాడో లేదో "నీపని నీవు చూచుకొమ్మని" గద్దించిన చర్చిలు తన, స్వంతప్రతినిధిని పంపి ఇక్కడి పరిస్థితులను స్వయంగా తెలుసుకొనే శ్రమ తీసుకొన్న రూజువెల్టు నేడో రేపో కెనడాలో తిరిగి కలుసుకోనున్నారని వార్తలు వచ్చినవి. యుద్ధానంతరప్రపంచపు సమస్యలను గూర్చి ముఖ్యంగా చర్చలు జరుగుతవి. ఇండియా సమస్యకూడా ప్రత్యేకంగా చర్చించబడుతుందని గట్టిగా తెలుస్తున్నది అమెరికాలో రూజువెల్టుతర్వాత రూజువెల్టు ... వెండెల్ విల్కీ రూజువెల్టు చర్చిలు ఈసమావేశంలో ఇండియా విషయం తప్పక చర్చకు రావాలనీ తాత్కాలిక జాతీయ ప్రభుత్వం స్థాపించబడే అవకాశం వెంటనే కలుగజేయాలనీ తన అభిప్రాయాలను స్పష్టంగా రూజువెల్టుకు నొక్కి చెప్పగలడని తెలుస్తూ వున్నది.



## విశేషముగమనించండి

ముఖ్యముగా ఆంధ్రమహాసభ వారైన సూర్యాపేట,కరీంనగరు, భువనగిరిమున్నగు ప్రాంతాలవారు. సభ విశేషములు ధాన్యసంగ్రహణవార్తలుమొదటుగా ఆరోపణలతోకూడినవిగా చాలా పెద్దవిగా పంపుతారు అవన్నీ ప్రకటించితే వారివార్తలకే సరిపోతుంది ప్రకటించకుంటే వారికి ఆగ్రహము కలుగవచ్చును అనుగ్రహించి విలేఖకులంతా సంగ్రహముగా ముఖ్యమైన వార్తనే పంపవలెను. ధాన్యసంగ్రహణ వార్తలన్నీ విలేఖకుల పేరులతో ప్రకటింతుము ఇదిగమనింపవలెను.

గో. ప. సం.

# గోలకొండపత్రిక

శ్రీ తారణ సం॥ర భాద్రపద బ ౧ సోమవారము


# ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ

ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభయొక్క ౨౫వ సమావేశము అనగా రజతోత్సవము సింగరేణిలో గతవారము జరిగెను. ఇది అపూర్వమగు ఘటన. ఇంతవరకు పై సభవారు "నైజామును" రానేదు. "నైజాంవారు" వారిని పిలువలేదు. సభను ప్రభుత్వమువారు జరుగనిస్తారో లేదో అని ఉభయులకూ అనుమాన ముండినదేమో? కాని హైదరాబాదు ప్రభుత్వమువారు ఈవిషయములో విశాలదృష్టిని కలవారని అనిపించుకొన్నారు. ఇటీవలనే మన హైదరాబాదువారే శిక్షణ అఖిల భారత ఉర్దూ మహాసభను ఆహ్వానించియుండిరి. దానికి మ. ఘ. వ. నిజాంగారు సందేశ మంపిరి. మన మంత్రులలో కొందరు ముఖ్యస్థానాలు వహించి సభను నడిపించిరి. మరియు రెండేండ్లక్రిందట నేకదా అఖిల భారత ప్రాచ్యసభను మనప్రభుత్వము వారాహ్వానించి యుండిరి. సైన్సుసభలను, లాసభలను, అంతర్విద్యాపీఠసభలను, వివిధవైజ్ఞానిక సభలను మనప్రభుత్వమువారే పిలిపించి, వ్యయమును భరించి సమావేశపరిచి యుండిరి. దీని వలన ఒక్క రాజకీయసభలను తప్పితే తక్కిన వైజ్ఞానిక సభలకంతా హైదరాబాదు రాష్ట్రములో ఆశ్రయముదొరకగలదని స్పష్టమగుచున్నది.

ఈ ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభ కేవలము వైజ్ఞానిక సంబంధము కలది నిరపాయకరమైనది. విద్యావ్యాప్తికి సేవజేయునట్టిది. ఇట్టిదానికి మన ప్రభుత్వమువారు రాష్ట్రములో సభ చేసుకొనుటకు సెలవిచ్చినందులకు వారి నభినందించుచున్నాము. ముఖ్యముగా హూంసెక్రటరీ గారికిని ఓరంగల్‌జిల్లా తాలూకాదారు గారికిని మా అభినందనము లర్పించుకొనుచున్నాము.

గ్రంథాలయ మహాసభకు మొదటి నుండీ సరియగు పత్రికా ప్రకటనము కానరాదు. రాజకీయాల కెంత ప్రాముఖ్యమిత్తురో మన తెనుగు పత్రికలు వైజ్ఞానికాలకునూ అంత ప్రాముఖ్యమిచ్చుట అవసరము. ఈ సంవత్సరము బ్రిటిషిండియాలోని ఆంధ్రపత్రికలు ఈ మహాసభ వార్తలను బ్లాక్ ఔట్ చేసినవి. ఇంతటి అకాండ పాతివ్రత్యము ఏకకాలమున అన్ని పత్రికలకున్నూ ఏల కలిగినది? ఇది మొగలాయి రాజ్యములో జరిగినందున వారికి శ్రద్ధ లేకపోయెనా? మొగలాయి వార్తలకు బ్రిటిషులో స్థానములేదని పలుమారు ఇచ్చటివారు మొర పెట్టుకొనుచుండిరి ఇప్పుడు బ్రిటిషిండియాలోని ప్రముఖులుకూడా దీనినిగుర్తించినట్లు వేరొకచో ప్రకటించిన నాయుడు [illegible] ప్రకటనబట్టి విశదమగుచున్నది. గ్రంథాలయ మహాసభవారే నాల్గవ తీర్మానములో ఈ సంగతిని గూర్చి నిర్ణయము చేసియున్నారు.

గ్రంథాలయ మహాసభపై కొను రెజల్యూషనులు పాసినవి. రష్యాదేశములో గ్రంథాలయములను శత్రువుల విధ్వంసమునుండి రష్యావారు రక్షించుకొన్నారని వారిని సభ వారభినందించినారు. ఇది మంచిమాటే కాని రష్యా తప్పితే [illegible] నూతనకార్యములు చేసిన యితరదేశాలులేవా? వాటి అభినందనమేది?

మహాసభవారు చేసిన తీర్మానాలలో చాలాముఖ్యమైనది వయోజనవిద్య. ఇంచుమించు పదేండ్లనుండైగా మేము ప్రతిగ్రంథాలయమును ఒక వయోజన పాఠశాలను నడిపించవలెనని నొక్కిచెప్పినాముకాని ఆప్రకారము చేసినవారెవరు. కేవలము వయోజనవిద్యనేకాక ప్రతి గ్రంథాలయములోనికి గ్రామసమస్యన్ని తీసుకొని నడువవలెనని కోరుచున్నాము. ప్రతి పుస్తకాలయము గ్రామాభివృద్ధి కేంద్రముగ ఉండవలెను గ్రామవుస్తకాలయముగాను, గ్రామ పంచాయతీగాను, గ్రామపఠనాలయముగాను, గ్రామపున రుద్ధరణ కేంద్రముగాను ఏర్పడవలెనని మేము పలుమారు చెప్పినాము. ఈ విధము ప్రచారముకూడా ఈ మహాసభవారు చేయుదురని కోరుచున్నాము.

నిజాం రాష్ట్రములోనికి పిలిచినందుకని ఇచ్చటి విషయములనుగూర్చి రెండు తీర్మానాలు చేసినారని భ్రమపడరాదు. ఇదివరలోని సభలలోను ఇట్టి తీర్మానాలు కావించియుండిరి హైదరాబాదు ప్రభుత్వమువారు విద్యపై కోటికి మించిన ద్రవ్యం ఏటేట వ్యయము చేయుచున్నారు. కాని వారు ప్రజా గ్రంథాలయాల కేమిస్తున్నారు- కొన్ని లక్షల ద్రవ్యమును పుస్తకాలయాలకు గ్రాంటులుగా యిచ్చుటకు వారు ప్రత్యేకించుచుండవలెను. నగరములోనే ఇతర భాషాగ్రంథాలయాలు మాట అటుండ ఎన్నో తెనుగు పుస్తకాలయములున్నవి- వాటిలో ఏదియును ప్రభుత్వ సహాయాన్ని పొందినట్లు కానరాదు. హైదరాబాదు స్టేటు లైబ్రరీలో చాలాసంకుచిత దృష్టియున్నది ఉర్దూ ఫార్సీ అరబీ ఇంగ్లీషు గ్రంథాలకున్న స్థానము దేశీగ్రంథాలకు లేదు. విదేశీ భాషలగు ఫార్సీ అరబీ ఇంగ్లీషులోని గ్రంథాలకు తావున్నదట! ముల్కీభాషలకు లేదా? తమ ప్రజల భాషాగ్రంథాలను ప్రోత్సహించకుండుట యేమికారణము? టీవలనే ఒక ప్రొఫెసర్ గారు మా కార్యాలయములో "రెడ్డికుల నిర్ణయచంద్రిక"ను చూచి దీనిని నేను లండనులో నున్నప్పుడు లండను మ్యూజియములో చూచి చదివినానుఅని అన్నారు. లండను సర్కారీ గ్రంథాలయములో తెనుగు గ్రంథాలు! హైదరాబాదు ఆసఫియా లైబ్రరీలో అరబీ గ్రంథాలు!! ఎవరైనా చదువనీ చదువకపోనీ రాష్ట్రములోని అన్ని భాషలలోని గ్రంథాలనేగాక ప్రధానముగా సంస్కృత గ్రంథాలను హైదరాబాదు ప్రభుత్వమువారు తెప్పించవలెను. దక్కను చరిత్రకు ఏదైనా పరిశోధన చేయవలెనంటే హైదరాబాదు నగరంలో అనుకూలత లేదు. దానికై మద్రాసుకు వెళ్ళవలెను- హైదరాబాదు ప్రభుత్వమువారితో పలుమారు ని. రా. ఆంధ్రమహాసభవారుకూడా మొరపెట్టు కొని ఏలి లేకపోయినారు. ఇప్పుడును ని. రా. ఆంధ్రమహాసభ వైజ్ఞానిక సంబంధములో తీర్మానాలు అనుద్దేశించినా [illegible] భాషాపాత్రిముఖ్యమును వారు

శ్రీసీతారామాంజనేయహిందూవర్తక గ్రంథాలయవార్షికోత్సవ సమావేశములు

(స్వ.వి) సింగరేణి కాలరీస్:— ఆగస్టు ౨౫ శ్రీసీతారామాంజనేయ హిందూవర్తకగ్రంథాలయవార్షికోత్సవము, యీదినము ఉదయము సుమారు ౧౧ గంటలకు శ్రీనాగులపల్లి కోదండరామారావు హైదరాబాదుగారి అధ్యక్షతన సభాభవనమున వైభవముగా జరిగినది.

సభాప్రారంభమున వందేమాతరం గీతముతో ప్రారంభింపబడినది. స్థానికులగు శ్రీ [illegible] నారాయణగుప్త గారిచే స్వాగతోపన్యాసము గావింపబడిన [illegible] పిమ్మట కార్యదర్శి నివేదికను చదివెను. [illegible] అధ్యక్షోపన్యాసము [illegible] గంటలకు ముగిసినది.

శ్రీచెరకువాడనరసింహాం పంతులు గారి

ఉపన్యాస సారాంశము

[illegible] ఉదయము [illegible]

సాయంత్రపు సభ

సాయంత్రం సుమారు ౫ గంటలకు అధ్యక్షులు శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు [illegible] పూలదండలతో స్వాగతమిచ్చి [illegible] అధ్యక్షతన సభ శ్రీ సీతారామాంజనేయ హిందూవర్తక గ్రంథాలయమును జరిగిన ప్రార్థనాగేయముల [illegible] శ్రీ రామయ్య గారు గ్రంథాలయాభివృద్ధిని గూర్చి విపులముగా మాట్లాడిరి.

సర్దారు అజ్మతీగారు ఉర్దూలో [illegible] తరువాత శ్రీ [illegible] రామచంద్రశాస్త్రిగారి [illegible] గ్రంథాలయమునకు చేసిన సేవను [illegible] తరువాత బి. సీతారామ సేటు గారు [illegible] గ్రంథాలయము [illegible] శ్రీ [illegible] సర్వోత్తమరావుగారు గ్రంథాలయోద్యమమును [illegible] సభ [illegible] జరుగుచుండగా [illegible] ముగింపబడినది

[illegible] యీనాడు మనచి పోయినట్లున్నది.

ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభ వారి కృషిని చాలా అభినందించుచున్నాము. దానికి విరివిగా వ్యాప్తి కావలెనని కోరుచున్నాము.

# విజ్ఞానవర్ధని

■ పేకాట

పేకాట వర్తకులు పేకాట అని (Pack శబ్దమే!) కొన్ని ప్రాంతాలలో ఇస్పేట్ ఆట (Spades శబ్దమే!!) అనీ అంటారు. దీని పుట్టుపూర్వోత్తరాలనుగూర్చి కొంత యిదివరలో వ్రాసినా మళ్లీ కొంత వ్రాస్తాను. ఆటపాటలంతా పుట్టింది చీనాదేశం హిందూస్థానములన్నా ఈ ఆట మొదట [illegible] (భారతవర్షము)లో పుట్టెను. చీనాదేశమా క్రీ. శ. ౧౧౨౦లో [illegible] (Seunho) [illegible] [illegible] హిందూస్థానములో ఉండినదని [illegible] అరబ్బులు కనిపెట్టినారని మనకొందరూ, ఈజిప్షువారు కనిపెట్టిరని మరికొందరూ అంటూరు

■ గంటలు

గ్రీక్ గంటలుకొట్టేది హిందువుల ఆచారమే కాదు వారిని క్రీస్తుమతంవారు కూడా అవలంబించినారు. ప్రతిగుడికి ఒకపెద్ద గంటఉంటుంది. విశ్వాసిగాలు (Believers) గంటలువాయించి గుడికి [illegible] క్రైస్తవమతం గుళ్ళపై పెద్దపెద్ద గంటలు [illegible] ప్రపంచములోకెల్ల పెద్దపెద్ద గంటలు కొన్ని యూరోపు గుళ్ళలో కలవు- [illegible] గంట క్రీ- శ. ౧౭౩౩లో సిద్ధమయ్యెను- అది భూమిలో [illegible] పోయియుండెను. ౧౮౩౬లో దాన్ని బయటికి తీసిరి- అది [illegible] దాని తూకం [illegible] టన్నులు- [illegible] బర్మాలోని ఒక దేవాలయములో [illegible] గంట కలదు- దాని తూకం [illegible] టన్నులు- ఇవి ప్రపంచములోకెల్ల పెద్దగంటలు-

■ బేగంబజారు

హైదరాబాదు నగరంలోని బేగంబజారులో బహుమూల్యము గాని పేరుతో [illegible] బేగంబజారు పేరు తుడిచివేసి దానికి బహదూర్ ఖాన్ బజారు అని నామకరణము చేయవలెనని ఒకపత్రికలో వ్రాస్తే అది వీలుకాదని మ. ఘ. వ_ నిజాంగారన్నారు- అయితే బేగంబజారుకా పేరెందుకువచ్చిననో? నవాబ్ నాజర్ జంగు మహీమయి [illegible] మొదటి అసఫ్జా ప్రభువుగారు ఇచ్చివేసియుండిరి- [illegible] నవాబ్ ఖాన్ [illegible] భర్తయగు [illegible] బేగంగారు మొరపెట్టుకొన్నారు. నవాబువారు [illegible] బజారు!! బేగంగారి పత్రికాన ఆబజారు బేగంబజారు అని ప్రఖ్యాతి వచ్చెను.

అలంపూరువార్తలు.

# దొంగధాన్యానికి సరిహద్దులో పట్టుపడింది

## దొంగలెవరో పోలీసు వారికి తెలిసింది చాలాసు చేసేదే మిగిలింది

(స్వ.వి)

అలంపూరు తాలూకాలో ధాన్యం ఎక్కువై [illegible] ఒకటికొట్టుకొంటూ [illegible] బండ్లు సరిహద్దులో [illegible] 'పార్' అయి పోతున్నవని [illegible] [illegible] బండ్లు [illegible] 'పార్' అవుతుంటే పోలీసు వారు గిరఫ్తార్ చేసిరి. [illegible] "అయ్యా, ఈబండ్లను కొల్లాపురం సంస్థానంలోనికి తీసుకొని పోతున్నాము- [illegible] చెప్పినట్లు చేస్తున్నాము" అని [illegible] పరమరహస్యాలు [illegible] [illegible] ఎన్నో గాథలు [illegible] ధాన్యం సర్వాలు [illegible] అలంపూరు ధాన్యంనష్టాలు [illegible] దొంగ [illegible] చేస్తున్నారనిఅం [illegible] ధాన్యం [illegible] పోలీసు వారు శోధించాలని యాం [illegible]

ఇంతా ఇట్లుండగా మా [illegible] [illegible] ఏదో [illegible]

## మన్నె నారాయణ ముదిరాజ హాస్టల్

౨౧ ౧౧-౫౩ నాడు ఆల్వాలులో ఎం. ఎన్. ముదిరాజ హాస్టలుకును, ఆల్వాల అధిలెటిక్ అసోసియేషను [illegible] మధ్య బ్యాడుమెంట్నన్ పోటీల్లోగి [illegible] ఈ పోటీలను చూచుటకొరకు చాలా మంది వచ్చియుండిరి. శ్రీయుతులు మన్నెనారాయణ డా॥ ఎం. లక్ష్మీనరసయ్యగారలు ప్రేక్షకులలో ముఖ్యులు ఉభయుల జట్టులు చాల చక్కగా ఆడినవి ఇందు ముదిరాజ హాస్టల్ జట్టు [illegible] [illegible] జట్టువారు గౌరవ ప్రేక్షకులకు టీపార్టీ యిచ్చిరి.

## ఎం బ్లెస్ ఆఫ్ ఇండియా లైఫ్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

[illegible] ఈ యొక్క [illegible] నివేదిక [illegible] [illegible] సంవత్సరములో [illegible] [illegible] [illegible] సూచిస్తున్నది

## ఉచిత గ్రంథ దానము

కొప్పూరు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠముతాలూకా శ్రీ॥ శే॥ వల్లూరు సూర్యనారాయణరావుగారి ట్రస్టు ఓడు ననుసరించి కొన్ని గ్రంథములు ఇవ్వబడెను అప్పుడప్పుడు ఆ ప్రదేశమునందలి ముఖ్య గ్రంథాలయాలకుపంపబడుచున్న విషయము చాలా [illegible] తెలిసియుండును. ఈతడును ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారి సిఫారసుపై గాంధీ మహాత్ముని దక్షిణాఫ్రికా సత్యాగ్రహ చరిత్ర ౨ భాగములను [illegible] గ్రంథాలయాలకు [illegible] కొన్ని గ్రంథాలయాలకు [illegible] ఈ పుస్తకములు చేరిన గ్రంథాలయములవారిని తమకు [illegible] కార్యదర్శి ఆంధ్రగీర్వాణ [illegible] కొప్పూరు [illegible] గ్రంథ [illegible] మిగిలిన [illegible] బంపగలరు

పా. నాగభూషణం

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము-

# ౧౨వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభా తీర్మానములు

## సైమహాసభవారు దిగువ తీర్మానముల నామోదించిరి

సింగరేణి కాలరీస్ ఆగస్టు ౨౭

శ్రీ శే. బ్రహ్మర్షి చంద్రరాయ్, సేలం విజయ రాఘవాచారి గమరుక్కుడి భూపతిరాజు వెంకట పతిరాజు, వేమవరపు రామదాసు పంతులు, శేష భట్టు రామానుజాచార్యులు కాశీ సుబ్బరాయ శాస్త్రి వడలి లక్ష్మీనారాయణ శాస్త్రి మౌల్వి బహద్దర్ ఖాన్ సాహెబు, నవాబు కమాల్ యార్జంగుబహద్దర్, వేముగంటి రామకృష్ణారావు కారుకొండ లింగమూర్తి శెట్టి మీరాలాల్ వారలు గార్ల మరణములకై సభవారు చింతించు చూ వారియాత్మ శాంతికై పరమేశ్వరుని ప్రార్థించుచున్నారు.

౨. మాతా కస్తూరిబాయి గాంధీ జ్ఞాపక చిహ్నముగ నేర్పాటుచేయబడినసంస్థకు విరివిగ విరాళముల నీయవలసినదిగ ఆంధ్ర ప్రజానీకమును సభవారు హెచ్చరించుచున్నారు.

౩. ఆల్ ఇండియా పబ్లిక్ లైబ్రరీ అసోసియేషన్ వారిద్వారా సోవియట్ సైంటిస్టు అండ్ ... [illegible]

[illegible]

# బ్రిటిషు ఆంధ్రపత్రికల అనాదరణ

బ్రిటిషు ఆంధ్రములోని తెలుగు దినపత్రికలు నైజాం ఆంధ్రమున జరుగు కార్యములకు తగిన ప్రకటనలిచ్చి యీ దర ప్రజలను ప్రోత్సహించుట లేదని నైజాం ప్రాంతములో జనాభిప్రాయము గా వున్నట్లు ౧౨వ ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభ సందర్భమున సుస్పష్టము చేయబడి యీ క్రిందితీర్మానము ఆమోదింపబడినది.

ఈ మహాసభకు సంబంధించిన ప్రకటనలుకూడ తృప్తికరంగా పైపత్రికలు ప్రకటించలేదు. సమావేశసందర్భమునకు తమ విలేఖరులను ఇచటికి పంపియుండలేదు. ఆహ్వానసంఘమువారును, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శియు, తదితరులును ఈపత్రికలకు ఆహ్వానముగూడ పంపినట్లు తెలియజేయుటచేత యీఅనాదరణము ద్విగుణీకృత దోషముగ కనిపించుచున్నది. కాబట్టి యీసమావేశమున పాల్గొని ఈక్రింద సంతకముచేసిన మేము మా అసమ్మతిని బహిరంగముగ తెలియజేయుట మావిధిగ కన్పించినది.

ప్రజాహిత జీవితమునకు దోహదము చేయవలసిన ఈ దినపత్రికలు ఏ కారణముచేత ఈ అజాగ్రతను అనాదరణము చూపియున్నను దయచేసి యికముందుయిట్టిలోపమురాకుండ దిద్దుకొనగలరని విశ్వసించుచున్నాము.

ఇట్లు

బూ. రామకృష్ణారావు, (అధ్యక్షుడు) గా. హరిసర్వోత్తమరావు, కే. రాజయ్య, కొండాల్క రామానుజరావు, యం. గోపయ్య, నిమ్మగడ్డ సత్యనారాయణ, యల్లాప్రగడ సీతాకుమారి, కాళోజి నారాయణరావు, వంకాయల పురుషోత్తమరావు, ఆదియలింగగుప్త, రా. రంగారావు, పురుషోత్తం, మల్లెల శ్రీరామమూర్తి, మాడపాటి రామానందరావు, చింతల నారసింహారెడ్డి, జనగాము ఎస్. భూపతిరెడ్డి, సిరిసిల్ల చందం శ్రీరాములు, కొమురమ్మ లక్ష్మీనారాయణ, కే. యల్. నరసింహారావు, కాకుమాను రాం కోటేశ్వరరావు, మాచ్ఛా వీరయ్య, రావిళ్ళ జానకిరామయ్య, దారం శెట్టి సరసయ్య, కే. శేషగిరిరావు, లక్ష్మీనరసయ్య, సేనా రాఘవరావు, యల్లాప్రగడ కృష్ణమూర్తి, నూ. కోటయ్య, రా. నారాయణరావు, అ. పూర్ణానందం, తిరుమల యాదగిరిరావు, కే. జగన్నాథం

## గమనిక

ఈ సంవత్సరము మా కార్యాలయము నుండి. ౧౩౫౨ సంవత్సరము డైరీలు వెలువడుటలేదు. గాన ఆర్డర్లు గాని ఉత్తరములు గాని వ్రాయనక్కరలేదు.

ఇట్లు
గోలకొండ పత్రి కాలయము

చందా వివరాలు

# గోలకొండపత్రిక
# Golkonda Patrika

Vol. 19 — No 3 — Published on every Monday and Thursday. Hyderabad-Dn.

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

4—9—1944

# స్వాతంత్ర్య మిస్తేనే భారతీయులు యుద్ధానికి తగిన సహాయం చేస్తారు

## బ్రిటిషు ప్రతినిధి సర్. రోనాల్డు క్యాంప్ బెల్, ఇండియా ప్రభుత్వ ఏజంటు జనరల్ సర్. గిరిజాశంకర బాజ్పాయి తమ పదవులకు తగినవారు కారు.

విలియంఫిలిప్స్ ఐసెన్ హోవరుకు సలహాదారుగా నుండటానికి వీలు లేదని బ్రిటిషుప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు కారణం ఫిలిప్సుఇండియాను గూర్చి రూజువెల్టుకు నివేదిక సమర్పించుకోవటమేనని వేరుగా చెప్పనవసరము లేదు ఈబ్రిటిషు వైఖరి అమెరికను ప్రజా హృదయాన్ని కలవర పరచింది అంత రిపబ్లికన్ ప్రతినిధి కాల్విన్ డిజాన్సన్ ఈక్రిందితీర్మానాన్ని ప్రతిపాదించినాడు. దాన్ని వీలైనంత తొందరగా చర్చిస్తామని విదేశాంగ శాఖా ప్రతినిధిప్రకటించినాడు.

రిపబ్లికన్ ప్రతినిధిఅయిన కాల్విన్ డిజాన్సన్ ప్రతినిధులసభలో ఈక్రింది తీర్మానాన్ని ప్రతిపాదించినాడు.

"అధ్యక్షుని ప్రత్యేక రాయబారి అయిన విలియం ఫిలిప్సు అమెరికా అధ్యక్షునికి ఇండియానుగూర్చి ఇలాచెప్పినాడు.

ఇండియాకు స్వాతంత్ర్య మిస్తామని వాగ్దానం చేస్తే తప్ప భారతీయసైన్యము, భారతీయులు యుద్ధానికి తగినసహాయం చెయ్యరు. జపానుపై అమెరికా సాగించవలసిన మిలటరీచర్యలకు ఇండియా అత్యంత ముఖ్యస్థావరం ఇక బ్రిటన్ అంటేనో, జపానుపై కేవలము లాంఛనప్రాయంగానే యుద్ధం సాగిస్తుంది. అందువల్ల, భారతీయసైన్యాలనుంచి భారతప్రజలనుంచి అమెరికా అత్యంతసన్నిహిత సహాయం సంపాదించటం ముఖ్యం. ౧౯౪౩ సంవత్సరం వేసవికాలంలో క్విబెక్ లో అధ్యక్షుడు రూజ్వెల్టుతో సమావేశమైనప్పుడు బర్మాద్వారా దండయాత్రను ప్రారంభించి, చైనాకు తోడ్పడటానికి చర్చిల్ ప్రధాని వాగ్దానంచేశాడు. ఈవాగ్దానంజరిగి ఇప్పటికి సంవత్సరంపైగా దాటిపోయింది.

పైగా ఈరంగంలో యుద్ధం మందంగా నడవటానికి భారతీయ సైన్యాలలోనివిరుత్సాహమూ స్టిల్ వెల్ విమర్శిస్తూ సూచించిన లోటుపాట్లూ కారణాలు.

విలియమ్ ఫిలిప్సుఇండియానుగూర్చి అధ్యక్షుడైన రూజ్వెల్టుకు అందజేసిన నివేదికను సాకుగా తీసుకొని అసలు లండన్ లోజనరల్ ఐసెన్ హోవరుకు రాజకీయ సలహాదారుపదవిలో ఉండటానికి యోగ్యుడు కాడని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించిందిఫిలిప్సు హోవారును బ్రిటిషు ప్రభుత్వం ఆమోదించలేదు. అతడు కేవలం అమెరికను సైన్యాలలోని భాగంగానే ఉన్నాడు. ఈకారణంవల్ల విలియంఫిలిప్సును అమెరికాకు తిరిగి పిల్పించకుండా, అతని ప్రధాన కార్యాలయమున్నచోటులలో వీలైనన్నిచోటలకుపోల్పి అమెరికను సేనానికి ఆతని రాజకీయపుసలహా లభించునట్లు చేయాలని యీసంస్థ భావించుచున్నది. వాషింగ్టనులో ఇండియా బ్రిటనుల ప్రతినిధులుగావుండి ఇండియా విషయమై అమెరికాపత్రికల అభిప్రాయాలను మార్చటానికియత్నిస్తూవున్న సర్ గిరిజాశంకర్ బాజుపాయ్ గారిని సర్ రోనాల్డు క్యాంప్ బెల్ ను ఫిలిప్సు విషయంలో ఇంకా జోక్యంకలిగించుకొని ప్రజాభిప్రాయాలను మార్చటానికి యత్నాలు సాగిస్తే తమ పదవులకు యోగ్యులు కారని అమెరికా ప్రభుత్వం ప్రకటించాలని ఈసంస్థ ప్రకటిస్తువుంది.

## గాంధి జిన్నా

### గాంధి జిన్నా సంప్రదింపులు

౯వ సెప్టెంబరు నాడు బొంబాయిలో జరుగ గలవని కట్టకడపటి వార్తలు తెలియజేయుచున్నవి

జిన్నాతో కలువటానికి మహాత్ముడుబొంబాయికి వచ్చినప్పుడు ఖాక్సార్లు సాల్యూటు ఇస్తారని అందుకు మహాత్ముడు అంగీకరించినాడని పత్రికల్లో వార్తలు వచ్చినవి. దీని ఖండిస్తూ, తాను అంతటి అంగీకారం చేయలేదని వ్యక్తిగతంగా [illegible] ఉన్నాను కాబట్టి సాల్యూటు వగైరాలు ఏవీ అంగీకరించటానికి వీలులేదనీ, ఈసమయంలో [illegible] ప్రార్థనలు [illegible] లనీ మహాత్ముడు ఆదేశించినాడు.



## విద్యామహాసభ !

సమీపించుచున్నది.
అందరున్నూ దాన్ని
విజయవంతంగా చేయుడు

[illegible] హైదరాబాదు విద్యామహాసభ ౧౩౫౩ ఫసలీ ఆబాను ౧౮,౧౯,౧౭, తేదీలలో (౧౯౪౪ సెప్టెంబరులో) శ్రీయుత [illegible] రావుగారు బి; యే; ఎల్ ఎల్ బి, హైకోర్టు వకీలుగారి అధ్యక్షతలో జరుగగలదు. ఆహ్వాన సంఘ పక్షమున ఏర్పాట్లు జరుగుచున్నవి. మహాసభ యొక్క కార్యక్రమము త్వరలో తెలుపబడును. ఆహ్వానసంఘమునకు సభ్యులుగా చేరువారు [illegible] రూపాయిలు, ప్రతినిధి రుసుము 3 రూ; [illegible] విద్యాదశయందు శ్రద్ధగలవారు అధిక సంఖ్యలో మహాసభలో చేరగలరని ఆశించుచున్నాము. [illegible] విద్యావిషయములో ప్రజల యొక్క అభిప్రాయము తెలియ పరచవలెను.

మహాసభలో ప్రవేశపెట్ట [illegible] ౧ ఆబాను ౧౩౫౩ఫ తేదీలోగా [illegible] [illegible] అబానులో [illegible] తీర్మానములు పంపించవచ్చును.

యస్. కె. రావు వకీలు
[illegible] హైదరాబాదు దక్కను

## విషాద సభ

సాయం గ౹౹ ౬-౦ [illegible] (౩-౧౦-౫౩)

మహామహోపాధ్యాయ కళా ప్రపూర్ణ [illegible] సుబ్బరాయశాస్త్రిగారు దివంగతులైనందున తమ యొక్కయూ, హైదరాబాదు ఆంధ్రులయొక్కయూ విషాదమును తెలుపుటకు సీతారామబాగు సంస్కృత కళాశాలలో [illegible] శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమున విషాద సభను జరిపెదరు. స్వర్గీయులగు శాస్త్రిగారి జీవిత పాండిత్య విశేషాదులనుగూర్చి పండితులుపన్యసించెదరు. అందరును సభకు దయచేయ ప్రార్థన.

అధ్యక్షులు :-
శ్రీమాన్ పండిత [illegible] రామానుజాచార్యులుగారు (కళాశాల ప్రిన్సిపాల్)

ఉపన్యాసకులు
౧ శిరోమణి ఖండవల్లి నరసింహశాస్త్రిగారు
౨. " సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రిగారు.
3, శ్రీ [illegible] సత్యనారాయణమూర్తి గారు,
౪. శిరోమణి చలమచర్ల రంగాచార్యులు గారు.

ఇట్లు
సీతారాంబాగ్ సంస్కృత కళాశాల { ము. ప్రతాపరెడ్డి. గౌ. కార్యదర్శి

## గాంధి ఆశ్రమం ముందు పికెటింగు

అఖిల భారత పాకిస్తాన్ వ్యతిరేక [illegible] కార్యదర్శియైన ఏల్. జి. [illegible] సేవాగ్రామములోని గాంధి ఆశ్రమందగ్గర మొదటి [illegible] పికెటింగు చేసినారు. పాకిస్తాన్ వ్యతిరేక కర పత్రాలు పంచినారు నినాదాలు గూడా పెట్టినారు.

మహాత్ముని జిన్నాతో కలువనీయకూడదనీ, డాక్టర్ రాజగోపాలాచారి [illegible] అంగీకరించకూడదనే ఉద్దేశంతో ఈకార్యక్రమం [illegible] జరిగింది.

... ...

### రాజాజీలేఖ.

౧౯౪౨లో క్రిప్సురాయబారం [illegible] ఆగిపోయినచో మళ్ళీ [illegible] ప్రారంభించడం అత్యవసరం బ్రిటీషు [illegible] హిందూదేశ [illegible] పరిష్కారం సాధ్యమే అనిమాంచెస్టర్ గార్డియన్ సంపాదకునికిపేర వ్రాసిన [illegible] ఉత్తరములో రాజాజీ తెలియపరచినాడు.



[illegible]